# అధిక ఎరువులు అనర్థమే..


దస్తురాబాద్ : వరి పొలంలో యూరియా చల్లుతున్న రైతు

- రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి
- సేంద్రియ ఎరువులనే వాడాలి
- రైతులకు వ్యవసాయ అధికారుల సూచనలు

దస్తురాబాద్, సెప్టెంబర్ 30 : మండలంలో అధికంగా రైతులు వరిపంటను సాగు చేస్తున్నారు. దస్తురాబాద్, రేవోజిపేట క్లస్టర్లల్లో 8,881.38 ఏకరాల్లో రైతులు వరి పంటను సాగు చేశారు. ఈ క్రమంలో వరిలో అధిక దిగుబడులు సాధించాలనే లక్ష్యంతో కొంత మంది రైతులు పంటలకు మోతాదుకు మించి, ఎరువులు, పురుగు మందులను ఉపయోగిస్తున్నారు. దీంతో అధిక ఖర్చుతో పాటు రానురాను భూసారం దెబ్బతిని, పంట దిగుబడి తగ్గుతుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.రసాయన ఎరువులు క్రమంగా తగ్గిస్తూ, సేంద్రియ ఎరువులను వినియోగించాలని సూచిస్తున్నారు. అధిక రసాయన ఎరువులను వాడడం వల్ల పంటలకు తెగుళ్లు సోకే అవకాశముందని పేర్కొంటున్నారు.

**ఆకు మాడడం..**

కొన్ని రకాల పురుగు మందులు పంటలపై స్ప్రే చేసినప్పుడు ఆకుల అంచులు, మధ్యలో మాడిపోతాయి. ఒక్కోసారి మొక్క పెరుగుదల ఆగిపోతుంది.

**మొక్కల కణజాలం చనిపోవడం..**

మొక్కల్లో వివిధ భాగాల్లో అధికంగా చల్లిన ఎరువులతో మొక్క కణజాలం పూర్తి చనిపోయి, తెగులు సోకినప్పుడు వచ్చే మచ్చలవలే ఎరుపు రంగు మచ్చలు ఏర్పాడుతాయి.

**ఆకులు పసుపు, వంకర్లు తిరగడం..**

పంటలపై అధికంగా చల్లిన ఎరువులు,పురుగు మందులతో ఆకులు మొదటగా పసుపు వర్ణంలోకి మారి, ఆ తర్వాత ఉబ్బెత్తు నిర్మాణాలు ఏర్పడి ముడుచుకుంటాయి.

**మొక్కలు గిడుసుబారడం..**

మొక్కల్లో పూర్తిగా ఎదుగుదల మందగిస్తుంది. మోతాదుకు మించి మిశ్రమ మందులను పిచికారీ చేసినసప్పుడు ఇటువంటి లక్షణాలు బహిర్గతమై ఆకుల్లో స్పష్టంగా కనిపిస్తాయి.

**సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి**




రైతులు సేంద్రియ ఎరువులను వినియోగించడం వల్ల భూసారం పెరుగుతుంది. అధిక దిగుబడులు సాధించవచ్చు. కొంత మంది రైతులు విరివిగా తమ పంటలకు రసాయన ఎరువులను వినియోగిస్తుంటారు. దీంతో మొదట పంటల దిగుబడి అధికంగా వచ్చిన ఆ తర్వాత క్రమేపి తగ్గిపోయి బీడుగా మారిపోతాయి. అధిక ఉష్ణోగ్రత, నీటి ఎద్దడి సమయాల్లో పంటలకు ఎరువులు, పురుగుల మందులు చల్లవద్దు. రెండు, మూడు రకాల పురుగు మందులను కలిపి పిచికారీ చేయవద్దు. పంటలకు తెగుళ్లు సోకిన ప్పుడు ఇష్టానుసారంగా కాకుండా వ్యవసాయ అధికారులను సంప్రదించాలి. తర్వాత ఎరువులు, మందులను వాడాలి.

**- జాడి తిరుపతి, ఏఈవో(దస్తురాబాద్ క్లస్టర్)**

## పరిహారం చెక్కు అందజేత


పెంబి : చెక్కు అందజేస్తున్న అటవీ శాఖ అధికారులు

పెంబి, సెప్టెంబర్ 30 : గతేడాది అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లి పులి దాడిలో ఎద్దుకు చనిపోగా నష్టపరిహారాన్ని రైతుకు అటవీ శాఖ అధికారులు అందజేశారు. పెంబి ఎఫ్ఆర్వో రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పస్పుల గ్రామానికి చెందిన మూతా మల్లేశ్‌కు చెందిన ఎద్దు గతేడాడాది మేత కోసం అటవీ ప్రాంతానికి వెళ్లింది. ప్రమాదవశాత్తు ఎద్దుపై పులి దాడిచేయడంతో అక్కడిక్కడే మృతి చెందింది. దీంతో అటవీ శాఖ నుంచి మంజురైన రూ. 30 వేల చెక్కును రైతు మూటా మల్లేశ్‌కు అందజే శారు. ఎఫ్ఎస్వోలు శ్రీనివాస్, ప్రభాకర్, ఉప సర్పంచ్ సహదేవ్ పాల్గొన్నారు.

**బీమా చెక్కు అందజేత**

కడెం, సెప్టెంబర్ 30 : పాండ్వాపూర్ గ్రామానికి చెందిన గుడివెనక మల్లేశ్ ఫిబ్రవరిలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతడికి ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ ఉండడంతో వారి కుటుంబానికి వచ్చిన రూ. 44100ల చెక్కును అడ్వైజర్ పాలకుర్తి కృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి పాలసీ తీసుకోవడం వల్ల భవిష్యత్‌లో ఆర్థిక భారం లేకుండా జీవించే వెసులుబాటు ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పాలసీలను చేసుకోవాలని ఆయన సూచించారు.

## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

దస్తురాబాద్, సెప్టెంబర్ 30 : వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో గ్రామాన్ని శుభ్రంగా ఉంచాలని ఎంపీవో అనిల్ కుమార్ సూచించారు. దేవుని గూడెం గ్రామ పంచాయతీలో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేయవద్దని, రోడ్లు, డ్రైనేజీలను శుభ్రం చేయించాలని పేర్కొన్నారు. కార్యదర్శి శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీవో అనిల్‌కుమార్


ముదిరాజ్ ఆత్మగౌరవ సభ పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

## ముదిరాజ్ సభను జయప్రదం చేయండి

ఖానాపూర్, సెప్టెంబర్ 30 : నిర్మల్ జిల్లా కేంద్రంలో వచ్చే నెల 2న నిర్వహించే ముదిరాజ్ ఆత్మగౌరవ సభను ముదిరాజులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంఘం నాయకులు కోరారు. శనివారం ఖానాపూర్‌లో జిల్లా కోర్ కమిటీ సభ్యులు సభ పోస్టర్లను విడుదల చేశారు. ముదిరాజుల హక్కుల సాధన కోసం భారీగా తరలిరావాలని కోరారు. ఉమా మహేశ్వర్, దత్తాద్రి, భీమేశ్వర్, నర్సయ్య, భూమరెడ్డి, నరేశ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


## మొక్కల సంరక్షణకు కృషి చేద్దాం


మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

దస్తురాబాద్, సెప్టెంబర్ 30 : మొక్కల సంరక్షణకు కృషి చేద్దా మని ప్రజాప్రతినిధులు, నాయకులు పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## పెరిక సంఘం కార్యవర్గం


కడెం : కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు


దస్తురాబాద్ : ఎన్నికైన నూతన కమిటీ ప్రతినిధులు

కడెం, సెప్టెంబర్ 30 : మండలంలోని పెర్కపల్లి గ్రామంలో శనివారం పెరిక సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కందుల రామన్న, ఉపాధ్యక్షుడిగా గొల్ల జలపతి, ప్రధాన కార్యదర్శిగా ఇండ్ల గంగన్న, కోశాధికారిగా బియ్యాల తిరుపతి, ప్రచార కార్యద ర్శిగా దుమ్మని నవీన్, సలహాదారులుగా మంచాల రామన్న, సంఘ లింగన్న, కార్యవర్గ సభ్యులుగా కందుల మల్లేశ్, గొల్ల వీరన్న, బండి రమేశ్, సంఘ గంగన్న, సంఘ చిన్నగంగన్న, పత్తిపాక రాజన్న, సంఘ కమలాకర్, కందుల శ్రీహరి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు చుంచు భూమన్న, మండల ఉపాధ్యక్షుడు దొమ్మటి లచ్చన్న, కోశాధికారి పిన్నం మల్లేశ్, పాండ్వాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కానగంటి మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

**ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ**

దస్తురాబాద్, సెప్టెంబర్ 30 : రేవోజిపేట గ్రామంలో శనివారం ఛత్రపతి శివాజీ యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుద్దాల సాయికిరణ్, ఉపాధ్యక్షుడిగా దాసరి వంశీకృష్ణ,ప్రధాన కార్యదర్శిగా దీటి సుమంత్, కోశాధికారులుగా సుద్దాల పవన్, మగ్రిపెల్లి వంశీ, కార్యదర్శిగా నేరెళ్ల దశరథ్, ప్రచార కార్యదర్శిగా దాసరి కార్తీక్, కమిటీ ఇన్‌చార్జి పురంశెట్టి సాయికిరణ్, సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడికి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పునరావాసం కల్పించి ఆదుకోవాలి

కడెం, సెప్టెంబర్ 30 : నచ్చన్‌ఎల్లాపూర్ పరిధిలోని గోండుగూడ గిరిజనులకు పునరావాసం కల్పించి ఆదుకోవాలని గిరిజనులు కోరారు. శనివారం వారు మాట్లాడుతూ...తమ గ్రామ సమీపంలో ఉన్న అటవీ భూములను 20 ఏళ్లుగా చదును చేసుకొని సాగు చేస్తున్నామని, కానీ ప్రభుత్వం ఇటీవల ఆ భూములను పునరావాసం కింద రాంపూర్, మైసంపేట గిరిజనులకు కేటాయించిందన్నారు. మడావి అమృత్‌రావు, వెడ్మ నాగోరావు, భీంరావు, ఇస్రు, తదితరులున్నారు.

## కనులపండువగా వినాయక నిమజ్జనం

పెంబి, సెప్టెంబర్ 30 : మండల కేంద్రంలో వినాయకుని నిమజ్జనం శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం మండపాల నుంచి వినాయకుడి శోభాయాత్ర ప్రారంభమైంది. మహిళలు, యువకులు నృత్యాలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. మండల కేంద్రంలోని చెరువులో గణేశ్ నిమజ్జనం చేశారు. పోలీసులు ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గణేశ్ నిమజ్జనం నిర్వహించారు. కార్యక్రమంలో యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కులాల మధ్య చిచ్చు పెట్టవద్దు

కడెం, సెప్టెంబర్ 30: రాజకీచ లబ్ధి కోసం ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు, కాంగ్రెస్ నాయకుడు వెడ్మ బొజ్జు లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఢిల్లీ వేదిక కోరుతూ కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు మండిపడ్డారు. శనివారం కడెం హరిత రిసార్ట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీల్లో కొనసాగుతూ కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు భూక్యా కిషన్‌నాయక్, రాష్ట్ర నాయకులు రాజేశ్‌నాయక్, హపావత్ రాజేందర్ నాయక్, నగావత్ రమేశ్‌నాయక్, సురేశ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.